# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి: 01 | సంచిక: 318 | హైదరాబాద్ | ఆదివారం | 04-05-2025 | పేజీలు: 08 | వెల 4/-







# పాక్ ఆర్థిక దిగ్బంధం!





- ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టేందుకు భారత్ ప్లాన్
- పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో తిరిగి చేర్చడంపై చర్చలు
- రుణాలు ఇవ్వకుండా ఆర్థిక సంస్థలపై ఒత్తిడికి వ్యూహం

**ప్రజాక్షేత్రం, న్యూఢిల్లీ, (మే 03) :**

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థిక పరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌పై రెండు రకాలుగా ఆర్థికపరమైన ప్రతీకార చర్యలు చేపట్టాలని భారత్ యోచిస్తోంది. అందులో మొదటిది పాకిస్థాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేర్పించేలా లాబీ చేయడం. దేశంలోని ఉగ్రవాద గ్రూపులకు సరిహద్దుల అవతల నుంచి అందుతున్న ఆర్థిక సహాయాన్ని అడ్డుకోవాలన్న విస్తృతమైన వ్యూహంలో భాగంగా ఈ చర్య చేపట్టాలన్నది భారత్ ఆలోచన.

ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో పాక్‌ను చేర్చాలన్న డిమాండును ముందుకు తీసుకెళ్లాలంటే తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వంలో చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పాకిస్థాన్ గతంలో 2018 జూన్ నుంచి 2022 అక్టోబర్ వరకు ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో ఉంది. గతంలో ఈ లిస్టులో ఉన్న రోజుల్లో దేశంలోకి అక్రమ నిధుల ప్రవాహం తగ్గిందని

మిగతా 2వ పేజీలో..



## కేబినెట్ రేసులో విజయశాంతి

- పక్కా ఈక్వేషన్స్‌తో రాములమ్మ
- పట్టువదలకుండా ప్రయత్నాలు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

తెలంగాణ క్యాబినేట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్‌లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో

మిగతా 2వ పేజీలో..



## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు


- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్ విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2వ పేజీలో..

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు



- రాజధాని కోసం ఎంత దూరమైనా ప్రయాణం
- నిర్మాణం పూర్తయితే.. పెట్టుబడుల వెల్లువ
- చేయిచాచనవసరం లేదన్న అభిప్రాయం
- సర్వశ్రేష్ఠ రాజధాని కోసం కలలు

**ప్రజాక్షేత్రం, విజయవాడ, (మే 03):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన

మిగతా 2వ పేజీలో..



## ఇంకా చలామణిలోనే!

- కోట్లాది రూపాయల 2 వేల నోట్లు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

దేశ వ్యాప్తంగా రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుని రెండేళ్లు అవుతున్నా రూ.6266 కోట్ల విలువైన నోట్లు ఇంకా చలామణీలో ఉన్నాయి. ఇప్పటివరకు 98.24శాతం నోట్లు వెనక్కి వచ్చాయని, మిగిలినవి రావాల్సి ఉన్నాయని ఆర్.బి.ఐ వెల్లడించింది. నోట్లను వెనక్కి తీసుకున్నప్పటికీ అవి లీగల్ టెండర్చె ల్లుబాటు గా కొనసాగుతాయని తెలిపింది. 19 ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. అక్కడికి వెళ్లలేని వారు పోస్టాఫీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించింది.

మిగతా 2వ పేజీలో..

# 85 కి.మీ.కు మెట్రో డీపీఆర్ రెడీ



- జపాన్ తరహా ప్రణాళికలు
- కీలక అంశాలపై అధికారులు అధ్యయనం
- హైదరాబాద్ మెట్రోలో మరో కీలక మలుపు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

హైదరాబాద్ మెట్రో రెండో దశ 'బి' భాగంగా జేబీఎస్ నుంచి మేడ్చల్ (24 కి.మీ.), జేబీఎస్ నుండి శామీర్‌పేట (21కి.మీ.), శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.) వరకు మూడు కీలకమైన మెట్రో మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఆమోదం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కేంద్రానికి పంపుతుంది. జేబీఎస్ వద్ద ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదన ఉంది.. దీని రూపకల్పన జపాన్‌లోని రవాణా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుంటుంది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ తన రెండో దశ విస్తరణకు వేగంగా అడుగులు వేస్తోంది. రెండో దశ 'బి'లో భాగంగా ప్రతిపాదించిన కీలకమైన మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ఈ డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదించాల్సి ఉంది. బోర్డు ఆమోదం తర్వాత.. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి ఆమోదం తెలుపుతుంది. అనంతరం.. తుది అనుమతి కోసం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. రెండో దశ 'బి'లో హైదరాబాద్ నగరంలోని ఉత్తర ప్రాంతాలకు మెట్రో అనుసంధానాన్ని విస్తరించేందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుంచి మేడ్చల్ వరకు 24 కిలోమీటర్ల మేర ఒక మార్గం, అలాగే జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 21 కిలోమీటర్ల మేర మరొక మార్గం ప్రతిపాదించబడ్డాయి. వీటితో పాటు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు దాదాపు 40 కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గం యొక్క డీపీఆర్‌ను కూడా సిద్ధం చేశారు.


విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుంచి ప్రారంభమై.. కొత్తగా ప్రతిపాదించిన

మిగతా 2వ పేజీలో..

## సిటిజన్ కానిస్టేబుల్స్

- ఇకపై సాధారణ పౌరులకూ ఛాన్స్
- ఫోటోలు తీసి ఫిర్యాదు చేయొచ్చు

2








## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్ బాల్ ప్రోత్సాహక అవార్డు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) వార్షిక అవార్డుల దినోత్సవం 02.05.2025 న భువనేశ్వర్ లో జరిగింది. 202425 సంవత్సరానికి గాను తెలంగాణలోని హైదరాబాద్లో ఫుట్ బాల్ ను ప్రోత్సహించడంలో, ప్రోత్సహించడంలో విశేష కృషి, సహకారం అందించినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణను అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఏఐఎఫ్ఎఫ్ వార్షిక అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కరించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలా దేవి ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందుకున్నారు.ఏఐఎఫ్ ఎఫ్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏఐఎఫ్ ఎఫ్

మిగతా 2వ పేజీలో..



## కర్రెగుట్టల్లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

**ప్రజాక్షేత్రం, ములుగు(మే 03):**

కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ 12 వ కొనసాగింది. కేంద్ర బలగాలు కర్రెగుట్టలను ఆధీనంలోకి

మిగతా 2వ పేజీలో..



# కేబినెట్ రేసులో విజయశాంతి

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది.క్యాబినేట్ కూర్పులో ఖచ్చితంగా సామాజిక సమతుల్యం పాటించాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. ఇదే అవకాశాన్ని అదునుగా భావిస్తున్న విజయశాంతి..అదే అస్త్రాన్ని సంధిస్తున్నారు.

తెలంగాణలో బీసీలలో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి క్యాబినేట్ ఛాన్స్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కరు మాత్రమే ఆ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. క్యాబినేట్ విస్తరణ జరిగితే ఆయనకే పక్కా ఛాన్స్ అని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా రేసులోకి విజయశాంతి వచ్చారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఈక్వేషన్స్ తో పెద్దల సభలోకి విజయశాంతి అడుగు పెట్టారు. ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఆమె క్యాబినేట్ లో చోటు కోసం కసరత్తు చేస్తున్నారు. అయితే అందుకోసం సామాజిక సమీకరణాల్లో భాగంగా విజయశాంతి కూడా ఇప్పుడు ముదిరాజ్ కోటాను ప్రస్తావిస్తోంది.చాలా కాలంగా రాజకీయాల్లో ఉంటున్నా.. ఇప్పటి వరకు ఏనాడు కూడా కులం అంశాన్ని ప్రస్తావించ లేదు. గతంలో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు కులం కాలమ్ లో ఏ కులం పేరును ప్రస్తావించలేదు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా ఆమె ఏ సామాజికవర్గం అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విజయశాంతి బీసీ వర్గంగా చెప్పుకున్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గంలో అంతర్భాగంగా ఉన్న ఓ వర్గం తనదంటూ..ఆ కోటాలో తనకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారట.మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో చాలా కాలంగా స్తబ్ధుగా ఉన్న విజయశాంతి ఒక్కసారిగా ఎమ్మెల్సీ పదవితో యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చారు. ఇప్పుడు ఏకంగా ముదిరాజ్ కోటాలో మంత్రిపదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విజయశాంతి చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయనేది వేచి చూడాలి. ఆమె కోరుతున్నట్లు మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తారా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలిపోనుంది.





# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్ బాల్ ప్రోత్సాహక అవార్డు

**మొదటిపేజీ తరువాయి**

అధ్యక్షుడు కల్యాణ్ చౌబే, ఒడిశా గౌరవ ఉప ముఖ్యమంత్రి కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ఒడియా భాషా సాహిత్యం, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర సభ్యులు అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఫుట్ బాల్ కు దక్కిన గౌరవం, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి తెలంగాణ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఏఐఎఫ్ఎఫ్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున వీసీ అండ్ ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కర్రెగుట్టల్లో కొనసాగుతున్న
# ఆపరేషన్ కగార్

**మొదటిపేజీ తరువాయి**



తీసుకుంటున్నాయి. ఇప్పటికే ధోబే, నీలంసరాయి కొండల్లో బేస్ క్యాంప్ల ఏర్పాటు చేసాయి. ఆధునిక డ్రోన్లతో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. డ్రోన్ల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ టవర్ల ఏర్పాటు చేసారు. మావోయిస్టుల బంకర్లు గుర్తించేందుకు స్పెషల్ ఆపరేషన్ చేస్తున్నారు. ఆపరేషన్ కగార్తో తునికాకు సేకరణకు అంతరాయం కలిగింది. ఏజెన్సీ ప్రజలు అడవుల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారు.

# 10 శాతం భూమిని కబ్జా నుండి కాపాడండి

- **మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన బాబు నాయక్**

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి జిల్లా బ్యూరో (మే 03) :**

కోట్ల రూపాయల విలువైన గ్రామపంచాయతీ చెందిన పల్లి శాతం భూమిని కబ్జాకోరులు ఆక్రమించారని, ఆ భూమిని స్వాధీనంలోకి తీసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతకు బాబునాయక్ అనే యువకుడు లిఖితపూర్వక ఫిర్యాదు చేశాడు. ఫరూక్ నగర్ మండలంలోని చటాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 649 లో వెంచర్ చేసిన సమయంలో గ్రామ పంచాయతీకి పది శాతం భూమి కింద 2004 సంవత్సరంలో రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 7637/2004 ద్వారా గ్రామ పంచాయితీకి రిజిస్టర్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు పది శాతం భూమి విలువ ప్రస్తుతం మార్కెట్లో కోట్ల రూపాయలుగా ఉందని, పది శాతం భూమిని కొందరు కబ్జా చేసి ఆక్రమించినట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ చెందిన 10% భూమిని కబ్జా నుండి కాపాడాలని చర్య తీసుకోవాలని కోరారు.

# 85 కి.మీ.కు మెట్రో డీపీఆర్ రెడీ

**మొదటిపేజీ తరువాయి**



మెట్రో రైలు డిపో పక్కనుంచి.. విమానాశ్రయ సరిహద్దు గోడ వెంబడి ఆకాశ మార్గంలో కొనసాగుతుంది. ఇది మాన్సాన్‌పల్లి, బహుదూర్‌గూడ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్, తుక్కుగూడ ఎగ్జిట్, రావిర్యాల్ ఎగ్జిట్ వరకు సర్వీస్ రోడ్డులో వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. అక్కడి నుంచి ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి ద్వారా కొంగర కలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగూడ , మీర్‌ఖాన్‌పేట వరకు దాదాపు 22 కిలోమీటర్ల మేర ఈ మార్గం విస్తరించనుంది. ఈ డీపీఆర్‌ను మొదట హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఆమోదించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో ఎండీతో పాటు పురపాలక, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, ఐటీ శాఖల కార్యదర్శులు, హెచ్ఎండీఏ కమిషనర్ డైరెక్టర్లుగా ఉంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు జేబీఎస్ వద్ద 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రితో పాటు జపాన్ పర్యటనకు వెళ్లిన మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, అక్కడి అనుభవాలను ఈ మెట్రో హబ్‌లో పొందుపరిచేందుకు కృషి చేస్తున్నారు. జపాన్‌లో బుల్లెట్ రైళ్లు, మెట్రో , సాధారణ రైలు సదుపాయాలు ఒకదానితో మరొకటి అనుసంధానించబడి ఉంటాయి. ప్రయాణికులు ఒక రైలు నుండి మరొక రైలుకు సులభంగా మారేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇదే తరహా అనుసంధాన వ్యవస్థను జేబీఎస్ మెట్రో హబ్‌లో కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

**వివరాలు పంపించండి... కిషన్ వినతి**

నగరంలో మెట్రోరైలు విస్తరణ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యం లో శుక్రవారం ఎంసీహెచ్ హెచ్ఆర్డీలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. కేంద్రనిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై కేంద్రమంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వ హించారు.మెట్రోరైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్ ను విస్తరించి.. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్రప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మెట్రోరైలు వివరాలు అందితే కేంద్రప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు, రుణాలు లభించేలా సహకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీ అని.. అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ కాదని.. ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అంబర్‌పేట్, సనత్‌నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని అన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయని..హైటెక్ సిటీతో పాటు ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ ఊహించని స్థాయి లో విస్తరిస్తూ జనాభా భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను కేటాయించకపోవడం వల్లే నిధులు ఖర్చు చేయ లేని దుస్థితి ఏర్పడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. అధికారులు రాష్ట్రంలోని సమస్యలను తమ దృష్టి కి తీసుకువస్తే కేంద్రం నుంచి ఎన్ని నిధులైనా తీసుకువస్తామని తెలిపారు.





# సిటిజన్ కానిస్టేబుల్స్

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 03):**

రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్లినట్లు గమనిస్తే.. వారి వాహనం ఫోటో తీసి తమకు పంపిస్తే.. అలాంటి వారికి ఫైన్లు విధిస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. ట్రాఫిక్ రూల్‌స్‌ను అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాల ఫోటోలు, వీడియోలు తీసి పంపాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫోటోలు వీడియోలను తమ వాట్సాప్ నెంబర్ 9490617346కు పంపించాలని.. వాటితోపాటు ఆ వాహనం లొకేషన్, టైమ్, డేట్ వంటి పూర్తి వివరాలను పంపించాలని ట్వీట్‌లో సూచించారు.పంపిన వివరాలను సేకరించి.. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి.. రాంగ్ రూట్‌లో వెళ్లిన వాహనదారులకు జరిమానాలు విధించి.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముక్కుపిండి వసూలు చేయనున్నారు. మే 1వ తేదీ నుంచే ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణాలు చేయకుండా ఉండేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తీసుకువచ్చిన ఈ రూల్‌కు సంబంధించిన ట్వీట్‌కు నెటిజన్లు మద్దతు తెలుపుతూ రీట్వీట్లు, కామెంట్లు చేస్తున్నారు.

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు



**మొదటిపేజీ తరువాయి**

33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందుకోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు. తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుంది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్బయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయిన తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

# పాక్ ఆర్థిక దిగ్బంధం!

**మొదటిపేజీ తరువాయి**



భారత్ వాదిస్తోంది. ఇక రెండో చర్య పాకిస్థాన్‌కు రుణాలు అందచేస్తున్న బహుళ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవడం. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు, ఆసియన్ అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ)తోసహా ప్రధాన ఆర్థిక సంస్థలతో బహిరంగ చర్చలు ప్రారంభించాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తుంది.పాకిస్థాన్‌కు అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని పునఃసమీక్షించాలని ఆయా ఆర్థిక సంస్థలను కోరాలని భారత్ భావిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంలో ఘోరంగా విఫలమైనప్పటికీ పాకిస్థాన్‌కు అభివృద్ధి సాయం కొనసాగడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేయనున్నట్లు తెలుస్తుంది.

**రుణం అందకుండా ఒత్తిడి**

ఆర్థికంగా దివాలా తీసిన పాకిస్థాన్‌కు తిరిగి పట్టాలెక్కించడానికి ఐఎంఎఫ్ 700 కోట్ల డాలర్ల( భారతీయ కరెన్సీలో రూ.59,026 కోట్లు) రుణాన్ని అందచేస్తోంది. 2024 సెప్టెంబర్‌లో విడుదలైన ఈ రుణం విడతల వారీగా పాక్ అభివృద్ధి కోసం విడుదల చేస్తోంది. పాకిస్థాన్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి 1958 నుంచి ఇప్పటివరకు 24సార్లు ఐఎంఎఫ్ రుణం అందచేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరంతరాయంగా పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఈ తరహా ఆర్థిక సహాయం అందచేయడంలోని విశ్వసనీయతను, దూరదృష్టిని భారత్ ప్రశ్నించే అవకాశం ఉంది.ఇది గాక 4,340 కోట్ల డాలర్ల( రూ.1.13 లక్షల కోట్లు) రుణాన్ని 764 పబ్లిక్‌సెక్టార్ రుణాలు, గ్రాంట్ల కింద పాకిస్థాన్‌కు అందచేయడానికి ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ముందుకువచ్చింది. వీటితోపాటు 365 ప్రాజెక్టుల కోసం 4,970 కోట్ల డాలర్ల రుణాన్ని(రూ.4.19 లక్షల కోట్లు) అందచేస్తామని ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు వాగ్దానం చేసింది. ఈ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి పాకిస్థాన్‌కు రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవాలని భారత్ యోచిస్తున్నట్లు ఆ అధికారి తెలిపారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో
# ఘనంగా పల్లకీ సేవ

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి జిల్లా బ్యూరో (మే 03) :**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన తిరుపతయ్య చారి, అనసూయ దంపతులు తమ కుమారుడు గన్నోజు వర్షిత్ జన్మదిన సందర్భంగా దేవాలయ అభివృద్ధికి రూ.2 వేల విరాళం అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, చేగురి రాఘవేందర్ గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంచిరేవుల అశోక్ శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్తసత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నిరంతరం కృషి...

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే 03 (ప్రజాక్షేత్రం):**రాజేంద్ర నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం రాజేంద్రనగర్ డివిజన్ సర్వ రెడ్డి జాక్షన్,శివరాం పల్లి వద్ద రూ.15.80 లక్షలతో సీసీ రోడ్డు పనులను,అలాగే ఉప్పర్ పల్లిలో రూ.10.50 లక్షలతో అయ్యప్ప స్వామి టెంపుల్ కు అప్రూచ్ రోడ్డు పనులను,రూ.38 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని కోరారు.రోడ్డు పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్,గుడిమల్కాపూర్ డైరెక్టర్ బండారిశంకర్ రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పిట్టల దయానంద్ ముదిరాజ్,సీనియర్ పరమటి శ్రీధర్ రెడ్డి మూడాల ప్రభాకర్ రెడ్డి,పిట్టల లక్ష్మణ్ ముదిరాజ్,చాకలి వెంకటేష్,గూడూరు శ్రీకాంత్ రెడ్డి, వికాస్ రమేష్,పి మోహన్ రావు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిలో నీటికీ కరువు

- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ.
- సెక్రటరీ తీరుతో గ్రామంలో పలు సమస్యలు.
- ఎస్ బి ఎం నిధులు సైతం అందకుండా చేసాడు.

**శంకర్ పల్లి మే 03(ప్రజాక్షేత్రం):** ఎండాకాలం రావడంతో గ్రామాలలో నీటి కష్టాలు మొదలయ్యాయి. అసలే గ్రామాలలో పాలన లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఉన్న గ్రామ పంచాయతీ సెక్రటరీలు వారు ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడంతో ప్రజల కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సంకేపల్లి గ్రామంలో ఒకటవ వార్డుకు సంబంధించి నీటి కష్టాలు గురించి పంచాయతీ సెక్రెటరీ నరహరికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరహరి తనకు నచ్చిన విధంగా ఉంటాడు అని ఏదైనా సమస్య గురించి చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కొడితే కొట్టండి అని అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు అని గ్రామస్తులు అంటున్నారు.

**స్వచ్ఛ భారత్ మిషన్ కింద వచ్చిన డబ్బులు సైతం వెనక్కి.**

కేంద్ర ప్రభుత్వం పేదవారికి బాత్రూంలు కట్టుకోవడానికి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12000 (పన్నెండు వేలు)ఇచ్చింది. అయితే కొంతమందికి నిధులు రావటం ఆలస్యం అయ్యింది. గత నెలలో వారికి నిధులు వస్తే అలాంటి వారు ఈ ఊరిలో ఎవరు లేరు అని వెనక్కి పంపడంతో లబ్దిదారులు మీడియాను ఆచరించారు. దీనిపై చర్యలు తీసుకుని మా డబ్బులు మాకు ఇచ్చేలా చేయమని ప్రాదేయపడ్డారు. నరహరి తీరు వల్ల గ్రామంలో చాలా సమస్యలు వస్తున్నాయని అని ఇప్పటికైనా సెక్రెటరీ నరహరి పైన పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అని, మమ్మల్ని నీటి కష్టాలనుంచి కాపాడండి అంటూ పై అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.










# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల.

**వలిగొండ,మే 03(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం లో తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ, లోతుకుంట,వలిగొండ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడింది.ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ కోసం, చేయండి http://183.82.97.97/mstg/Ist YearAdmin/Crea te ఆన్లైన్ దరఖాస్తు సేవ 05 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుంది.ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుంది మరియు సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 టి జి ఎస్ ఎస్ 250 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుంది.సీట్ల కేటాయింపు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్లు, EAPCET/NEET కోచింగ్,కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా & ఎంటర్టైన్మెంట్ మరియు బ్యూటీ & వెల్నెస్ వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు, పని గంటలకు మించి వివిధ సహపాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని రయీసున్నీసా బేగం,ప్రిన్సిపాల్,తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల,లోతుకుంట వారు తెలిపారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**నారాయణపురం,మే 03(ప్రజాక్షేత్రం):**

సంస్థాన్ నారాయణపురం మండల పరిధి లోని జనగాం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క అనిల్ వివాహం ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ స్వాతి తో గుడిమల్కాపూర్ లోని బాలాజీ పంక్షన్ హాల్ లో జరిగింది.ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డాక్టర్ ఆర్.బి.రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ప్రారంభించిన జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్
- అమ్మపల్లె గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభోత్సవం.

**పెద్దమందడి మే 03(ప్రజాక్షేత్రం):**ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని వనపర్తి జిల్లా సూపరిండెంట్ ఆఫ్(ఎస్పీ) పోలీస్ రావుల గిరిధర్ పేర్కొన్నారు. శనివారం రోజు అమ్మపల్లె గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అమ్మ పల్లి సీసీ కెమెరాల ప్రధాత జగదీశ్వర్ రెడ్డిని, ఎస్పి రావుల గిరిధర్ శాలువాతో సన్మానించడం జరిగింది. గ్రామంలో మొత్తం పది సీసీ కెమెరాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. గ్రామంలో దుకాణాల్లో వాణిజ్య సముదాయల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వంద మంది పోలీసులు చేసే పని ఒక్క సీసీ కెమెరా పనిచేస్తుంది అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దుకాణాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని అన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా దుకాణదారులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నేరాల కట్టడికి పెద్దమందడి మండల పరిధిలో, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, ఎస్ఐ శివకుమార్ ను ఆ దిశగా ఏర్పాట్లు చేయవలసిందిగా ఎస్పీ కోరారు. ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు, వ్యాపారులకు సీసీ కెమెరాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు. ప్రజలు ఎటువంటి ఆపదలో ఉన్న తక్షణమే 100కు ఫోన్ చేస్తే, వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటారని అయన తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజల ప్రపంచంగా ఉండాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పెద్దమందడి వేసే ఈ.శివకుమార్ మాట్లాడుతూ.. పెద్దమందడి మండల పరిధిలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు, శాంతిభద్రతల విషయంలో ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని, అలాగే అసాంఘిక కార్యక్రమాలను ప్రేరేపించే వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అలాంటి వారిపై తక్షణమే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.రావుల గిరిధర్, జగదీశ్వర్ రెడ్డి, సత్యరెడ్డి, శరత్ రెడ్డి, విట్ట శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పి. వెంకటేశ్వర్లు, కొత్తకోట సీఐ. రాంబాబు, పిఎస్ఐ దివ్య, గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ బోయిని రమేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రాంబాబు, అమ్మపల్లి అర్జున్, అమ్మపల్లె బాలు,తదితరులు పాలుగోన్నారు.



# పుట్టపాక లో ఉచిత కంటి వైద్య శిబిరం

**నారాయణపురం,మే 03(ప్రజాక్షేత్రం):**

తేది. 03/05/2025 శనివారం రోజున ఉదయం 9 గంటలకు పాత గ్రామపంచాయతీ కార్యాలయం బొడ్రాయి వద్ద క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్ మరియు పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి హాస్పిటల్ చౌటుప్పల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడినది. గ్రామ ప్రజలకు డాక్టర్ రాజు చే ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,హాస్పిటల్ నిర్వాహకులు శ్రీకాంత్ చే అవసరమైన వారికి 50 శాతం సబ్సిడీతో కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.క్రియేటర్ సోషల్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినదని, కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి తన యొక్క అంబులెన్స్ ద్వారా వారిని తీసుకెళ్లి కంటి ఆపరేషన్ కొరకు సహకరిస్తామని తెలియజేస్తూ,ఈ యొక్క ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక పద్మశాలి సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు పానుగంటి వెంకట్రావు ,కోశాధికారి అయిటిపాముల శంకర్, కార్యవర్గ సభ్యులు కోడి శివరాములు,గజం రమేష్, వాసం మహేష్,తడక వెంకటేశ్వర్లు,కొలను శంకర్, గుండు చంద్రకళ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సుద్దాల సాయికుమార్

**మారోజు నరసింహ చారి**

**వలిగొండ,మే 03(ప్రజాక్షేత్రం):**వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్.. భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య,వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం,పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని,సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి,అమలు చేయాలని అన్నారు,నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని,దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి,పూడూరు నరేష్, బాలగోని మచ్చగిరి,ఎంగేజ్ ప్రశాంత్,ఉయ్యాల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బండమీది వెంకటయ్య

**శంకర్ పల్లి మే 03(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలం నూతన కమిటీ అధ్యక్షునిగా బండమీది వెంకటయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు ఐక్యంగా ఉండి ఏక తాటికి రావాలని పిలుపునిచ్చారు. మండల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల కురుమ సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం హక్కులు గురించి అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నరసింహులు, బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మోకిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, మాజీ ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ఐలయ్య, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మైపాల్, చందిప్ప మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేష్, జొన్నాడ మాజీ సర్పంచ్ ఐలయ్య, మాసానిగూడ మాజీ సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో ఘనంగా ప్రారంభమైన అశోక్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్




**విశాఖపట్నం,మే 3(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో గత 16 సంవత్సరాలుగా సేవలందిస్తూ గుర్తింపు పొందిన అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తన మొట్టమొదటి శాఖను విశాఖపట్నం గాజువాక చినగంట్యాడలో శనివారం ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రతిష్టాత్మకమైన అశోక్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ రాహుల్ గల్వే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పటినుండో తమ కేంద్రాలు ప్రారంభించాలని అనుకుంటున్నామని ఆ క్రమంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో తమ మొదటి శాఖ ప్రారంభించామన్నారు. తమ కేంద్రంలో చిన్న పిల్లలకు స్పీచ్ థెరపీ, మ్యానువల్ థెరపీ వంటి శిక్షణ ద్వారా పిల్లల బంగారు భవిష్యత్తులో తీర్చిద్దడానికి అనుభజ్ఞులైన నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, బాలల శ్రేయోభిలాషులు తమ తోడ్పాటు,సహాయ సహకారాలు అందించి తమ ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని కోరారు. విశాఖపట్నంలోని పిల్లలకు ఉత్తమ సేవలు అందించాలనే తమ సంకల్పాన్ని నెరవేరుస్తూ తమకు సహకరించాలని కోరారు. మరో వ్యవస్థాపక డైరెక్టర్ కిరణ్ కుమార్ గల్వే మాట్లాడుతూ తమ వద్ద ఆర్టిజం ఏడిఎస్డి, లెర్నింగ్,డిజేబులిటీ వంటి సమస్యలు ఉన్న చిన్న పిల్లలు కనిపించడానికి సాధారణంగానే ఉన్నప్పటికీ తేడాగా ప్రవర్తిస్తుంటారని, అడిగే ప్రశ్నలకు ఆలస్యంగా సమాధానం చెబుతుంటారని ఇవన్నీ కూడా మానసిక ఎదుగుదలకు సంబంధించినవన్నారు.అటువంటి మానసిక ఎదుగుదల లేని పిల్లలకు తమ వద్ద తొమ్మిది నుండి పది రకాల థెరపీలు అందుబాటులో ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా ఒకటో రెండో థెరపీ అందుబాటులో ఉంటాయని కానీ ఇవన్నీ తమ ఒకే సెంటర్లో అందుబాటులో ఉండడం చాలా అరుదన్నారు.పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన థెరపీలు అందిస్తామన్నారు. విశాఖపట్నం నుండి చాలామంది తమ పిల్లలను వైద్యానికి హైదరాబాద్ తీసుకొచ్చేవారని ఈ క్రమంలోనే తమ శాఖ ను విశాఖలో ప్రారంభించినట్లు తెలిపారు.తద్వారా అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలు విశాఖ వాసులకు మరింత చేరువ చేయటమే కాకుండా పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భారం కూడా తగ్గుతుందన్నారు.రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరిన్ని శాఖలు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థక డైరెక్టర్లు డాక్టర్ కిరణ్ కుమార్ గుల్వే,డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే,చైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ నవిత రాహుల్ గుల్వే,స్థానిక కార్పొరేటర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఈఈయూ 327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**మునుగోడు,మే 03 (ప్రజాక్షేత్రం):**నల్లగొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు.విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి,సెక్రటరీ పాండు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య,సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ,సిహెచ్ నాగయ్య స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య,ముత్యం, వరప్రసాద్,మోహన్ రెడ్డి,అనిల్,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో దోమల బెడద పట్టించుకోని సెక్రటరీలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 3(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని, తాళ్లపల్లి, లక్ష్మారావు కూడా, వెంకమ్మగూడ, తిమ్మారెడ్డి, గూడ, నాగర్ గూడ, గ్రామాల్లో సాయంత్రం అయితే చాలు, రాత్రిపూట పండుకోవడానికి దోమలతో, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇట్టి విషయాన్ని గ్రామ సెక్రటరీలకు విన్నవించినప్పటికీ వారు మాత్రం తమకేమీ తెలియనట్లు వెళ్లిపోతున్నారు. అసలే గ్రామాల్లో మురుగు కాలువలు ఉన్నప్పటికీ దోమలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అట్టి విషయాన్ని గ్రామ సెక్రటరీల దృష్టికి తీసుకెళ్లి నప్పడికి సెక్రటరీలు అటువంటి విషయంలో జోక్యం చేసుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు, దోమల వల్ల వచ్చే రోగాలను భరించలేక రాత్రిపూట నిద్రకు భంగం కలుగుతుందని ఇట్టి విషయాల్లో సెక్రెటరీ ఎందుకు పట్టించుకోకపోవడం లేదని పలువురు ఆందోళన చెందుతున్నారు, కనీసం పంచాయతీల్లో, బ్లీచింగ్ పౌడర్ చల్లితే కొంతవరకు దోమల బెడద తప్పుతుందని ఆయా గ్రామాల ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. అసలే స్పెషలాఫీసర్ పాలన, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్, అస్తవ్యస్తంగా మారడంతో సెక్రటరీలు గ్రామాభివృద్ధికి పాటుపడవలసిన అధికారులే చుట్టపు చూపులా వచ్చి వెళ్ళిపోతున్నారు, అసలు పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారా, లేదా అనే విషయాన్ని కూడా పంచాయతీ కార్మికులు చేస్తున్న పని వద్దకు వెళ్లి చూసిన దాఖలు ఇప్పటివరకు లేవని ఆయా గ్రామాల ప్రజలు సెక్రెటరీలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామ కార్మికులు మురుగు కాలువలు శుభ్రం చేస్తుంటే సెకరెటరీలు, ఫోటోలు తీసి గ్రామ సెక్రెటరీ కి పెట్టమని పంచాయతీ కార్మికులకు, చెప్పడంతో గ్రామ కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారు. అని పర్యవేక్షణలేకపోవడంతో ఎక్కడైతే గ్రామ కార్మికులు మురుగు కాలువలు తీస్తున్నారో ఫోటోలు పెట్టమని వారికి చెప్పడంతో కార్మికులు వారి ఇష్టానుసారుగా పనిచేస్తూ ఫోటోలు పెట్టేస్తున్నారు, అసలు సెక్రటరీలు గ్రామ కార్మికుల వద్ద ఉండి పని, చేపించవలసిన బాధ్యత సెక్రటరీలపై ఎంతైనా ఉంది, కానీ వారు పంచాయతీ కార్యాలయానికి రావడానికి సమయమే సరిపోడం లేదని మండిపడుతున్నారుదీంతో, గ్రామ వీధుల్లోకి తిరిగి ఎక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకునే తీరిక వారికి లేదని ఆయా గ్రామాల ప్రజలు సెక్రెటరీలపై మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలందించవలసిన సెక్రటరీలే విధులకు విధులకు ఎగనామం పెడుతూ వారు ఆడింది ఆట, పాడిందే పాటగా, ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడైనా సెకరెటరీలు, గ్రామాభివృద్ధి గురించి అడిగితే, మీరు ఇంటి ఇంటి టెక్స్ కట్టారా, వల్ల బిల్లు కట్టారా, అనే మాటలు అనే మాటలే ముందుకు వస్తాయి, కానీ గ్రామ అభివృద్ధి గురించి మాత్రం వారు ఏనాడు పట్టించుకోకపోవడంతో ప్రజలకు అనేక రోగాలు వస్తున్నప్పటికీ వారు మాత్రం పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా గ్రామాలను ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**ఎంపీడీవో వివరణ**

ఇట్టి విషయంపై ప్రజాక్షేత్రం విలేకరి షాబాద్ ఎంపీడీవో ను గ్రామాల్లో దోమలు పెడితే చాలా ఎక్కువగా ఉందని ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఎంపీడీవో మాట్లాడుతూ బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉందని కానీ గ్రామ సెక్రటరీలు మండల కార్యాలయంలోని తీసుకెళ్లి గ్రామపంచాయతీ సిబ్బందికి అప్పగిస్తే వాళ్లే ఆ పని చేస్తారని ఎంపీడీవో తెలిపారు కానీ సెక్రెటరీ మాత్రం బ్లీచింగ్ పౌడర్ చల్లి పనిలో మాత్రం ఆమడ దూరంలో ఉన్నారని చెప్పవచ్చు ఇప్పటికైనా గ్రామ సెక్రెటరీ చొరవ చూపి గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ అయిన చల్లి దోమల బెడద నుండి కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు సెక్రెటరీలలో వేడుకుంటున్నారు.

# లక్ అంటే ఇది.. హైకింగ్‌కు వెళ్లి కోటీశ్వరులయ్యారు

- చెక్ రిపబ్లిక్ పోడ్కర్కోనోసి పర్వతాల్లో హైకర్లకు అరుదైన నిధి
- 598 బంగారు నాణేలు, ఆభరణాలు, పొగాకు సంచులు వెలుగులోకి
- నిధి విలువ ప్రాథమికంగా రూ. 2.87 కోట్లుగా అంచనా\
- 19వ శతాబ్దం నాటి నాణేలు, 100 ఏళ్ల క్రితం దాచిపెట్టి ఉంటారని భావన
- ఫిబ్రవరిలో లభ్యం, తాజాగా వెల్లడించిన ఈస్ట్ బొహెమియన్ మ్యూజియం



**ప్రజాక్షేత్రం డెస్క్:**

ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ పర్వతాల్లో హైకింగ్ చేయడం కొందరికి సరదా. అయితే, చెక్ రిపబ్లిక్‌లో ఇద్దరు పర్యాటకులకు ఈ సరదా ఊహించని అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో గల పోడ్క్రోనోసి పర్వతాల్లో వారికి వందల ఏళ్ల నాటి బంగారు నిధి లభించింది. ఈ విషయాన్ని స్థానిక మ్యూజియం అధికారులు తాజాగా వెల్లడించారు. చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం, ఇలాంటి నిధిని కనుగొన్నవారికి దాని విలువలో పది శాతం బహుమతిగా లభించే అవకాశం ఉందని స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి నెలలో ఇద్దరు వ్యక్తులు పోడ్క్రోనోసి పర్వత ప్రాంతంలో హైకింగ్ చేస్తున్నారు. అలా నడుచుకుంటూ వెళుతున్న వారికి ఒకచోట అనుమానాస్పదంగా కొన్ని వస్తువులు కనిపించాయి. పరిశీలించి చూడగా, అక్కడ బంగారు నాణేలు, కొన్ని ఆభరణాలు, పాతకాలం నాటి పొగాకు సంచులు బయటపడ్డాయి. వెంటనే వారు ఈ సమాచారాన్ని అధికారులకు అందించారు. పురావస్తు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని నిధిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 598 బంగారు నాణేలు, ఇతర వస్తువులను గుర్తించారు. ఈ నిధిని ప్రస్తుతం ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో భద్రపరిచారు. దీనిపై పరిశోధన చేసిన అధికారులు కీలక విషయాలు వెల్లడించారు. ఈ బంగారు నాణేలు దాదాపు 1808 కాలం నాటివని, వీటిలో ఫ్రాన్స్, బెల్జియం, నాటి ఒట్టోమాన్ సామ్రాజ్యానికి చెందిన నాణేలు ఉన్నాయని గుర్తించారు. సుమారు 1921 తర్వాత ఎవరో ఈ నిధిని ఇక్కడ భూమిలో దాచిపెట్టి ఉంటారని అంచనా వేస్తున్నారు. అంటే వంద సంవత్సరాలకు పైగా ఈ నిధి భూగర్భంలోనే ఉండిపోయింది. దీని ప్రాథమిక విలువే సుమారు 3,40,000 డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 2.87 కోట్లు) ఉంటుందని మ్యూజియం అధికారులు తెలిపారు. "హైకర్లు ఈ నిధిని మాకు చూపించినప్పుడు ఎంతో ఆశ్చర్యపోయాం. దీనిపై ఇంకా పూర్తిస్థాయి విశ్లేషణ జరగాల్సి ఉంది" అని మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. అనిశ్చిత రాజకీయ, సామాజిక పరిస్థితులు నెలకొన్న కాలంలో భవిష్యత్తు అవసరాల కోసం లేదా భద్రత కోసం ఇలా విలువైన వస్తువులను భూమిలో దాచిపెట్టడం పూర్వకాలంలో ఒక ఆచారంగా ఉండేదని, బహుశా ఆ కాలంలోనే దీనిని దాచి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు ఈ నిధిని ఇక్కడ దాచిపెట్టి ఉండవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

## హైదరాబాద్‌లో దారుణ ఘటన.. బాలుడిపై యువతి లైంగికదాడి

- నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- 16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడి
- రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేక పేరెంట్స్‌కు చెప్పిన బాలుడు
- బాధితుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో వెలుగులోకి షాకింగ్ ఘటన



**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడికి పాల్పడింది. నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ లో నివాసం ఉండే 28 ఏళ్ల ఓ యువతి... తన ఇంటి పక్కన ఉండే 16 ఏళ్ల బాలుడితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తన ఇంటికి పిలిచిన ఆమె బాలుడిని మాయమాటలు చెప్పి లోబరుచుకుంది. అలా పలుమార్లు తన ఇంట్లోనే మైనర్‌పై ఆమె లైంగికదాడికి పాల్పడింది. ఈ విషయం బయటకు చెబితే తనపై అత్యాచారం చేశావని చెబుతానంటూ బాలుడిని బెదిరించింది. దాంతో భయపడిపోయిన బాలుడు ఈ విషయం ఎవరికీ చెప్పలేదు. తాజాగా మరోసారి అతనిపై లైంగిక దాడికి పాల్పడిందామె. అలాగే అసభ్యకరమైన పనులు చేయాలంటూ బాలుడిని బలవంతం చేసింది. రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేకపోయిన మైనర్... తనపై గతకొంతకాలంగా యువతి చేస్తున్న దారుణాన్ని పేరెంట్స్‌కు చెప్పాడు. దాంతో బాలుడి తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధిత బాలుడి పేరెంట్స్ ఫిర్యాదు మేరకు పోలీసులు యువతిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యూపీలో దారుణం.. పెళ్లికి కొన్ని రోజుల ముందు యువతిపై యాసిడ్ దాడి!

- ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లాలో ఘటన
- తాను ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయం
- తనకు దక్కనిది.. ఇంకెవ్వరికీ దక్కకూడదంటూ యువతిపై యాసిడ్ దాడి

ఉత్తర ప్రదేశ్ మే 03(ప్రజాక్షేత్రం):ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. తాను ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయం కావడం జీర్ణించుకోలేకపోయాడో వ్యక్తి. పెళ్లికి కొన్ని రోజుల ముందు ఆమెపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. 25 ఏళ్ల రీమా (పేరు మార్చబడింది) బ్యాంకు నుంచి ఇంటికి వెళుతుండగా, బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను ఆపారు. "నువ్వు నాకు దక్కకుంటే.. ఇంకెవ్వరికీ దక్కకూడదు" అని ఆ వ్యక్తులలో ఒకరు ఆమెపై యాసిడ్ పోశారు. ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రీమాను ప్రేమించిన నిందితుడు రామ్ జనమ్ సింగ్ పటేల్.. ఆమె వివాహం మరో వ్యక్తితో ఖాయం కావడాన్ని తట్టుకోలేకపోయాడు. గురువారం ఆమె బ్యాంకు నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, ఆమెపై యాసిడ్ పోశాడు. దాంతో ఆమె ముఖం, భుజం, మెడపై తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం 60 శాతం కాలిన గాయాలతో ఆమె అజంగఢ్‌లోని గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. రీమాకు మే 27న పెళ్లి కావాల్సి ఉంది. ఆ వివాహాన్ని ఆపే ఉద్దేశంతో అతను ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. దాంతో బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు రామ్ జనమ్ సింగ్ పటేల్‌తో పాటు మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అలాగే ఈ సంఘటనలో ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. రీమాపై యాసిడ్ దాడి చేసి, గాయపరచడం ద్వారా పెళ్లి ఆపాలని చూసినట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఇందులో భాగంగా ఆమె వీపుపై యాసిడ్ పోయాలని అనుకున్నానని అతను పోలీసులకు చెప్పాడు. కాగా, గత నెలలో ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఒక వ్యక్తి తన భార్యపై అనుమానంతో ఆమెతో పాటు ఇద్దరు కుమార్తెలపై యాసిడ్ పోసిన ఘటనను మరువకముందే ఇప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది.





## జర్నలిస్ట్ సోదరులందరికీ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు

**తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి**

**పెద్దమందడి 03(ప్రజాక్షేత్రం):** పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా, వనపర్తి జిల్లా పరిధిలోని జర్నలిస్ట్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్రికలపై ఆంక్షలు ఉండరాదని పత్రికలు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశంతో 1993 మే 3వ తేదీన పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించడం జరిగింది. పత్రికా స్వేచ్ఛ కున్న ప్రాధాన్యతను సూచిస్తుంది. 4th ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజాన్ని సమాజాభివృద్ధికి తోడ్పాటునందించేలా ఉపయోగించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దానిని రక్షించడం, విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం, అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు. జర్నలిజం వృత్తిలో ఉంటూ సమాజా అభివృద్ధికి పాటుపడే ప్రతి జర్నలిస్టు సోదరుడికి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## తెలంగాణలో ఘోర ప్రమాదం.. 30 మంది పరిస్థితి సీరియస్

**మహేశ్వరం మే 03(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులో ఆర్టీసీ బస్సు, ట్రావెల్స్ బస్సు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే స్పాట్‌కు వచ్చిన పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరో 30 మందికి తీవ్రగాయాలు అయ్యానని వెల్లడించారు. రెండు బస్సుల్లో దాదాపు 150 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదం కారణంగా శ్రీశైలం రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## కబ్జాకు గురైన 12 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):** నగరంలోని బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయం ముందు కబ్జాకు గురైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబర్ 102/1HAK/1 లో 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి, పెన్సింగ్ పై అధికారులకు పలు సూచనలు చేసి, 12 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కబ్జాకు గురైన ప్రాంతంలో కూల్చివేసిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ భూమిని మంత్రి పొన్నం, మేయర్ గద్వాల విజయలక్ష్మీ పరిశీలించారు. ప్రభుత్వ భూమిని కాపాడిన కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ ను మంత్రి పొన్నం అభినందించారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే అధికారులకు చెప్పాలని మంత్రి కోరారు.



## హైదరాబాద్ శ్రీశైలం మధ్య తగ్గనున్న దూరం

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ వేగంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేదని చెప్పారు. ఫ్లైఓవర్స్, ఎక్స్‌ప్రెస్‌వేలు, రింగ్ రోడ్‌లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌శ్రీశైలం మధ్య దూరం తగ్గేలా ఎలివేటెడ్ కారిడార్‌పై కేంద్రం దృష్టి పెట్టిందని తెలిపారు. హైదరాబాద్‌విజయవాడ హైవేను ఆరు లేన్లుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో భూసేకరణ కాకపోవడంతో కొన్ని పనులు ఆలస్యం అవుతున్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తరువాత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళ్లుతున్నట్లు తెలిపారు. శనివారం నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2014లో తెలంగాణలో 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం అవి సుమారు 5200 కిలోమీటర్లకు పెరిగాయని అన్నారు. గత పదేళ్లలో రూ.1,25,485 కోట్లు జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులు, కీలక ఎకనామిక్ కారిడార్లు, పర్యాటక ప్రోత్సాహక ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తున్నదన్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు, మరికొన్ని నూతన ప్రాజెక్టులకు భూమిపూజ చేసేందుకు ఈనెల 5వ తేదీన రానున్నట్లు తెలిపారు. సుమారు రూ. 5,416 కోట్లతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు.

## చట్ట సభల్లో బిసిలకు 50 శాతం వాటా ఇవ్వాలి.... ప్రధానికి ఆర్.కృష్ణయ్య వినతి



**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):** పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి బిసిలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడ లో ప్రధాని నరేంద్ర మోడీని కలిసి బిసిల డిమాండ్లపై వినతిపత్రం సమర్పించినట్లు కృష్ణయ్య తెలిపారు. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ప్రధానికి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బిసిలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచివేశారని విమర్శించారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారని, కాని దేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బిసిల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతానికి పెంచాలని, బిసిల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బిసిల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను రూపొందించాలని, ఎస్‌సి, ఎస్‌టి అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి చట్టం తేవాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని సుప్రీం కోర్టు హై కోర్టు జడ్జిల నియామకాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు బిసిలకు కటాయించి కేంద్రంలో బిసిలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియింబర్స్మెంట్ సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని, రాష్ట్రాలు అమలు చేసి పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి కుల వృత్తులకు సబ్సిడి రుణాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



# గోవా జాతరలో ఘోరం.. తొక్కిసలాట జరిగి ఏడుగురు మృతి

**గోవా మే 03(ప్రజాక్షేత్రం):**గోవా లో ఘోరం జరిగింది. శిర్గావ్‌లోని శ్రీ లైరాయ్ దేవి ఆలయం జాతరలో తొక్కిసలాట జరిగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను నార్త్ గోవా జిల్లాలోని గోవా మెడికల్ కాలేజీకి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులు చికిత్స పొందుతున్న గోవా మెడికల్ కాలేజీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ వెళ్లారు. బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులందరికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శిర్గావ్‌లోని లైరాయ్ దేవి ఆలయంలో ప్రతి ఏడాది జాతర నిర్వహిస్తారు. ఈ జాతర శుక్రవారం ప్రారంభమైంది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని గోవా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. ఇక అమ్మవారి ఆశీస్సుల కోసం మండుతున్న నిప్పుల పైనుంచి నడుచుకుంటూ వెళ్తుంటారు భక్తులు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.

# బిజెపి కార్పొరేటర్‌పై కేసు నమోదు

**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):**

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి పై రాకేశ్ జైస్వాల్‌పై దాడి చేసిన కేసులో బిజెపి కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. దాడి చేసిన కేసులో ఆయనపై బిఎన్ఎస్ యాక్ట్ 132, 352 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడినట్లు కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, తమ అధికారులపై దాడి జరిగితే సహించబోమని అన్నారు. అధికారులను పిలిచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు అబిడ్స్ పోలీసులు



కమిషనర్‌కు వివరించారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి

**తాండూరు మే 03(ప్రజాక్షేత్రం):** వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఓ నిండు గర్భిణి మృతి చెందింది. ఈ విషాదకర ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ మండలం పాషాపూర్ తాండాకు చెందిన సుమిత్రా బాయి, జైసింగ్‌లు భార్య భర్తలు. వారికి ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాలుగో సారి సుమిత్రా బాయి 8 నెలల గర్భిణిగా ఉంది. శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో ఆమెను కుటుంబ సభ్యులు తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మతా శిశు ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు తీసుకువస్తే 730 గంటలకు వైద్యులు స్పందించి ప్రసవం కోసం తీసుకవెళ్లారని భర్త జైసింగ్ తెలిపారు. కాసేపటికే సుమిత్రా బాయి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. సుమిత్రా బాయికి చికిత్స అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం చేశారని



ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంతో 8 నెలల గర్భిణీ మృతి చెందిందని ఆరోపించారు. తల్లి, శిశువు మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.

# అభినవ జ్యోతిబాపూలే నరేంద్ర మోడీ.

**బిజెపి బీసీ నేత మూల వెంకటరావు.**

**విశాఖపట్నం,మే 3(ప్రజాక్షేత్రం):** 94 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత దేశంలో కులగణన చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినవ జ్యోతిబా పూలే అని భారతీయ జనతా పార్టీ బీసీ నేత మూల వెంకటరావు పేర్కొన్నారు. విశాఖపట్నం వచ్చిన బీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె లక్ష్మణ్ ను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జన గణన నిర్ణయం సాహసోపేతమైనదని, అనితర సాధ్యమైనదని వెల్లడించారు. ఈ నిర్ణయం ఏ రాజకీయ పార్టీ నాయకుడు ప్రేరేపణతోనో జరిగింది కాదని, దేశంలోని బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం తీసుకున్న ప్రజోపయోగ కార్యక్రమమని మూల వెంకటరావు స్పష్టం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం దేశంలోని బడుగు బలహీన వర్గాలకు కొండంత మేలు చేస్తుందని పేర్కొన్నారు దేశంలోని బీసీలు దశాబ్దాల కాలంగా కులగలను కోసం ఎదురుచూస్తున్నారని వారి కళ నేటికి నెరవేరిందని తెలిపారు. దేశంలో ఆర్థిక సమానత్వం సాధించి అన్ని వర్గాలకు న్యాయం అందించడమే మోడీ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని వెల్లడించారు జనగణన చేపట్టి బడ్జెట్లో ఆయా వర్గాలకు నిధులు కేటాయించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రధాన నరేంద్ర మోడీకి ఏపీ బీసీల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మూల వెంకటరావు ప్రకటించారు.



# తెలంగాణ కాంగ్రెస్ సర్కార్‌లో అటకెక్కిన నామినేటెడ్ పదవుల భర్తీ

- ప్రభుత్వంలోకి వచ్చి ఏడాదిన్నర
- ఇంకా భర్తీకాని వివిధ చైర్మన్ పోస్టులు
- పైరవీలు చేసుకుంటున్న నాయకులు
- దానిపైనా అధిష్ఠానం నాన్చుడు ధోరణి
- రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకుల్లో నిరాశ

**హైదరాబాద్, మే 03(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు మహా సంబురపడ్డారు. తమ కష్టానికి అంతో ఇంతో ఫలితం దక్కుతుందని, తమ స్థాయిని బట్టి పదవులు లభిస్తాయనే గంపెడాశతో ఉన్నారు. గతేడాది మార్చి నెలలో నెలలో కొందరికి చైర్మన్, డైరెక్టర్ పదవులు ఇచ్చారు. ఆ తరువాత నుంచి నామినేటెడ్ పదవుల జాతర ఉంటుందంటూ ఊరిస్తున్నారేకానీ.. ప్రకటించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా మురగబెట్టారు. ఆ తరువాత కార్యకర్తల విశ్వాసం, అధికారం కూడా కోల్పోయింది.

**మార్చి 10 దాటిపోయింది..**

ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పగ్గాలు చేపట్టింది. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నానా ఇబ్బందులు పడ్డారు. నియంతృత్వ పాలన, కేసీఆర్ కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించడం, బేగంపేటలో ప్రగతి భవన్ గడీలను బద్దలు కొట్టడంతో కార్యకర్తలు తమ దశ తిరిగిందనుకున్నారు. తొలి విడతగా కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పోస్టులను భర్తీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మార్చి 10వ తేదీ లోపు పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇచ్చి సముచితంగా గౌరవిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాని మార్చి నెల దాటి ఏప్రిల్ వచ్చినా కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు మే 10వ తేదీ కూడా సమీపిస్తున్నది. అంతకు ముందు పీసీసీ అధ్యక్షుడు బీ మహేశ్ కుమార్ గౌడ్ జనవరి నెలాఖరు కల్లా ప్రకటిస్తామని, ఏఐసీసీ నాయకులతో కూడా చర్చిస్తున్నామని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి ఆశావహుల జాబితా, పార్టీ కోసం శ్రమించిన వారి పేర్లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) సేకరించింది. పార్టీ కోసం పనిచేస్తున్న వారికి కచ్చితంగా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా సమావేశాల్లో స్పష్టం చేస్తూ వస్తున్నారు. తమ ప్రతిపాదనలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు పీసీసీ అధ్యక్షుడికి కూడా పంపించారు.

**టికెట్ దక్కనివారి ఆశలు**

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ టికెట్ ఆశించి భంగపడిన వారు తమకు చైర్మన్ పదవుల్లో ప్రాధాన్యం



ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీ గెలవాలనే లక్ష్యంతో చివరి నిమిషంలో టికెట్ దక్కని వారు తమ తమ స్థాయిలో ప్రయత్నాలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి జంప్ అయిన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఆశావహులు ఉన్నారు. ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా తమకు పదవి ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. వీరే కాకుండా గాంధీ భవన్ లో అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు కూడా తమకు అవకాశం కల్పించాలని ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నారు.

**రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు**

ప్రస్తుతం రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్పొరేషన్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్ పోస్టులు, జిల్లా చైర్మన్ పోస్టులు భర్తీ కాకుండా ఖాళీగా ఉన్నవి ఎన్నో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చిన్న, పెద్ద కలుపుకొని మొత్తం వంద వరకు కార్పొరేషన్ చైర్మన్ పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉన్నది. ఇందులో 37 వరకు గతేడాది మార్చి నెలలో భర్తీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో పలువురు మహానంద పడ్డారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో పదవీ బాధ్యతల స్వీకారం జూలై నెలకు వాయిదా పడింది. చైర్మన్ పదవులు పొందిన వారిలో ఓసీలు 18, బీసీ లు 11, ఎస్టీలు ముగ్గురు, ఎస్సీ ఒకరు ఉన్నారు. కాని తొలి విడత పదవుల భర్తీ జరిగి ఏడాది అవుతున్నా ఇంత వరకు మలి జాబితాను ప్రకటించలేదు. అప్పుడు ఇప్పుడు అంటూ ఆరు నెలలుగా వాయిదాలు వేస్తూ వస్తున్నారు. మధ్య మధ్య ఒకరిద్దరిని నియమించడం జరిగింది కాని భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులను భర్తీ చేయడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రావణం వెళ...

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన కాడిగల్ల ప్రవీణ్ కుమార్**

**శంకర్ పల్లి మే 03(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, నియోజకవర్గం ప్రజలకు అధికారులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించిందని, అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నామని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాయడం వారికే సాధ్యం అని అన్నారు. ప్రపంచవ్యా



ప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దానిని రక్షించడం. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలుగా ఉంటాయని వారి సేవలను కొనియాడారు.



# పశువులపై లైంగికదాడి..

**బెజ్జంకి మే 03(ప్రజాక్షేత్రం):**

ఆవు, గేదె పై గుర్తు తెలియని వ్యక్తులు బలాత్కారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎఎస్ ఐ శంకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... బెజ్జంకి మండల పరిధిలోని నరసింహులపల్లి గ్రామ శివారు జంగాపల్లి శ్రావణ్ తన వ్యవసాయ బావి వద్ద ఏప్రిల్ 28వ తేదీ రాత్రి ఆవుకు కట్టి వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం సుమారు 5 గంటల సమయంలో జంగపల్లి శ్రావణ్ ఆవు పాలు పిండటానికి వ్యవసాయ బావి వద్ద వెళ్లాడు. ఆవును కట్టి వేసి ఉన్నట్లు గుర్తించాడు. అదే విధంగా మర్మాంగం వద్ద చూడగా గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణ రహితంగా బలాత్కారం చేసినట్లు గుర్తించాడు. దీనికి తోడు జంగపల్లి శ్రావణ్ వ్యవసాయ బావికి మరి కొద్ది దూరంలో ఉన్న జెట్టి శ్రీకాంత్ వ్యవసాయ క్షేత్రంలో కట్టి వేసి ఉన్న గేదెను కట్టి వేసి గుర్తు తెలియని వ్యక్తులు బలాత్కారం చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు జంగాపల్లి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎఎస్ ఐ శంకర్ రావు తెలిపారు.

# బిర్యానీ తిని నిద్రపోయారు.. భార్య మృతిభర్త పరిస్థితి విషమం

**రాజేంద్రనగర్ మే 03(ప్రజాక్షేత్రం)** : ఫుడ్ పాయిజన్‌తో తన సోదరి మృతి చెందిందని రాజేంద్రనగర్ పోలీసులకు ఓ మహిళ శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేసింది. పోలీసుల సమాచారం మేరకు... ఎర్రబోడ ప్రాంతానికి చెందిన రమేశ్ (48), రాజేశ్వరి (38)లు భార్యాభర్తలు. రమేశ్ బాలానగర్‌లోని ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చే సమయంలో బాలానగర్‌లోని ఓ రెస్టారెంట్ నుంచి బిర్యానీ తీసుకొచ్చి అదే రోజు రాత్రి తిని నిద్రపోయారు. తెల్లవారుజాము నుంచి వాంతులు, విరోచనాలు అవ్వడంతో స్థానికంగా ఉన్న ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందారు. గురువారం రాజేశ్వరి మృతి చెందింది. కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. రమేశ్ కూడా అనారోగ్యంతో ఉండటంతో ఉప్పర్‌పల్లిలోని ఆస్పత్రికి తరలించారు.



అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఫుడ్ ఫాయిజన్ కారణంగా తన సోదరి మృతి చెందినట్లు రాజేశ్వరి అక్క శుక్రవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఎపి, తెలంగాణ భవన్‌ను పేల్చేస్తాం : ఢిల్లీలో బాంబు బెదిరింపు

**హైదరాబాద్ మే 03(ప్రజాక్షేత్రం):**దేశ రాజధాని ఢిల్లీలోని ఎపి, తెలంగాణ భవన్ ను పేల్చేస్తామంటూ ... దుండగులు శుక్రవారం పంపిన మెయిల్ కలకలం రేపింది. పహల్గాం ఉగ్రదాడి తరువాత దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్, ఇండియా గేట్ కు కాస్త దూరంలో ఉన్న ఎపి, తెలంగాణ భవన్ కు మెయిల్ రావడం భయభ్రాంతులకు దారితీసింది. ఎపి భవన్ అధికారుల వివరాల మేరకు ...నిన్నరాత్రి 8 గంటల 30 నిముషాలకు ఢిల్లీలోని సీనియర్ అధికారుల కోసం "పూలే" సినిమాను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులంతా అప్రమత్తమయ్యారు. డాగ్ స్క్వాడ్ తనిఖీల తర్వాత బాంబు లేదని నిర్ధారించడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. బెదిరింపు మెయిల్ పంపిన వారిని గుర్తించి, అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




# ప్రపంచ వక్తల దినోత్సవంగా మే 12 సన్ మూర్తి జన్మదినం

**విశాఖపట్నం, మే 03(ప్రజాక్షేత్రం):**విశాఖకు చెందిన ప్రముఖ వక్త, సామాజిక విశ్లేషకులు, రచయిత, దర్శకులు అయిన సన్ మూర్తి జన్మదినం సందర్భంగా మే 12 ను 2025 సంవత్సరం నుంచి ప్రతియేటా ప్రపంచ వక్తల దినోత్సవం గా ప్రకటిస్తున్నట్టు తెలియజేశారు. 2025న అదే రోజు బుద్ధ పూర్ణిమ కావడంతో ఈ ప్రకటన చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఏ అంశం గురించి అయినా అనర్గళంగా ప్రసంగించే వారిని ప్రోత్సహించే దిశలో ప్రకటన చేసినట్టు పేర్కొన్నారు. విశాఖ తో పాటు ప్రపంచంలో అనేక దేశాలలో ఆ రోజు ప్రత్యేక ప్రసంగ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. సదస్సులు సమావేశాలకు హాజరయ్యే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండడంతో ప్రసంగీకులు కేవలం ఆన్లైన్ లోనే తమ ప్రసంగాలు కొనసాగిస్తున్న తరుణంలో పబ్లిక్ స్పీకింగ్ కు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ప్రసార మాధ్యమాలు అయిన టెలివిజన్,



రేడియో ద్వారా కూడా శ్రోతలను అలరించే ప్రసంగీకులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. తెలుగు ప్రసంగీకుల్లో ప్రముఖులు గా పేరుపొందిన సన్ మూర్తి ని ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించాలని ఈ సందర్భంగా పలువురు కళా సేవా రంగ ప్రముఖులు కోరారు.



# నరసాపురం పార్లమెంటులో మురళిరాజు పర్యటన

**పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు**

**ప్రత్తిపాడు, మే 03(ప్రజాక్షేత్రం)**నరసాపురం పార్లమెంటు సమన్వయ కమిటీలో పార్లమెంటు పరిశీలికునిగా మొట్ట మొదటసారిగా ముదునూరి మురళి కృష్ణంరాజు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి గ్రామస్థాయి నుండి నియోజవర్గ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మురళిరాజు పిలుపునిచ్చారు. ఏడు నియోజకవర్గాల్లో రానున్న సాధారణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి సీఎం అవడం ఖాయమని,గ్రామస్థాయి నాయకులు నుండి నియోజకవర్గ నాయకులు వరకు కష్టపడి పనిచేసే నాయకులను, ప్రజల తరఫున నిలబడి ప్రజల కష్టసుఖాలు నిలబడే నాయకులను పార్టీ గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించే విధంగా వైయస్ జగన్మోహన్రెడ్డి చర్యలు చేపడతారని మురళిరాజు అన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారిని పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి 2.O లో మొట్ట మొదటి తీసుకునే నిర్ణయం ఉంటుందని, కార్యకర్తలు సంక్షేమమే ధ్యేయగా పనిచేస్తారని మురళిరాజు అన్నారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని, నిరుపేదలకు యువతకు, మహిళలకు, రైతన్నలకు కార్మికకులుకు అన్ని వర్గాల ప్రజలకి మేలు జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని,నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల మీద పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్ నరసింహ రాజు,పాలకొల్లు సమన్వయకర్త గుడాల గోపి,ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,ఎంపీపీలు, జడ్పిటిసిలు,పార్లమెంట్ సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కోనాపూర్ గ్రామ గెట్ శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా బిల్డింగ్ నిర్మాణాలు.

- ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 54
- గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మానాలు.
- సంవత్సరాలైనా పట్టించుకోని పంచాయతీ అధికారు.

**కొండాపూర్ మే 03(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులతో పాటు పంచాయతీ అధికారులకు ఉంటుంది. నేరాల్లోకెళ్తే దేనికి విరుద్ధంగా మండల పరిధిలో ని సి హెచ్ కోనాపూర్ గ్రామ శివారులో వున్నా గేట్ సమీపంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 54 లో గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోకుండా బిల్డింగ్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారిపై వచ్చి పోయే ప్రయాణికులకు ఆకట్టుకునే విధంగా కటింగ్ షాపు, మల్లికార్జున కిరాణా జనరల్ స్టోర్ అనే పేరు పై వ్యాపారం కొనసాగిస్తున్నారు. మండల పంచాయతీ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు చూసి చూడనట్టు ఇంతకాలం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసైన్మెంట్ భూములు రైతులు పంట పండించుకోవడానికి ప్రభుత్వం ఇస్తే ఇక్కడ 20 శాతం పంట వేసి మిగతా మొత్తం వ్యాపారం కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా బిల్డింగ్, వ్యాపారం చేసిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అదే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ భూమి అని తెలిసిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇప్పటికైనా మండల పంచాయితీ, రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన వారిపై తమ చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డ వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**తాసిల్దార్ వివరణ**

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి ఇదివరకు రాలేదు ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం నేరం.ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు,వ్యాపారం చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటాం.

**మండల పంచాయతీ అధికారి వివరణ**

పంచాయతీ కార్యదర్శి విచారణ చేసి నోటీసు ఇవ్వమని చెప్పాను అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకుంటాం.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేము.మనమందరం ఒకటే నిర్మాణాలు చేపట్టిన వారు రాజకీయ నాయకులతో నాకు కాల్ చేయించాడు.అర్థం చేసుకో నాకు కాస్త సమయం ఇవ్వు. ఎంపీ ఓ విచారణ చేసి నోటీసు ఇవ్వమన్నారు.





# ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన డాక్టర్ అజయ్

**భీంగల్ మే 03(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో తీవ్రంగా ఉన్న ఎండలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న, కూరగాయలు,పండ్లు అమ్ముకుంటున్న వారికి శనివారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజయ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలం వేడి బాగా ఉండడంతో రోడ్ల పైన ఎండలో చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు నీరు ఎక్కువగా త్రాగాలని,ఓఆర్ఎస్ కలుపుకొని నీరు తాగాలని,మధ్యాహ్నం 12 తర్వాత ఎండలో బయట తిరగకుండా ఉండాలని అవగాహన కల్పిస్తూ, వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ప్రజలను కోరారు.






# దళితులపై మతోన్మాద దాడులను ఖండించండి.

- దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

**ఖమ్మం మే 03 (ప్రజాక్షేత్రం ):**దళితులపై జరుగుతున్న దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కోరారు. ఖమ్మం అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలం వేచరేణి గ్రామం ఎల్లాదాస్ నగర్ ఎస్సీ ఉపకులం బేడ బుడగ జంగం యువకుడు ఉపిది అజయ్ అనే దళిత యువకుడు ఆంజనేయ స్వామి దేవాలయంలోకి ప్రవేశించి దండం పెట్టుకున్నందుకు అంటరాని వాడు ఆలయంలోకి ప్రవేశించాడనే నెపంతో మతోన్మాద ఉన్మాదులు ఆ యువకుడి పై దారుణంగా దాడి చేసి బట్టలు విప్పి వీధుల్లో తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు. దేవాలయం ముందు కట్టేసి కొట్టారు చెప్పలేని బూతులతో తిడుతూ చిత్ర హింసలకు గురిచేశారు. దళిత యువకుడు పై దాడిచేసి హింసించిన మతోన్మాద గుండాలను తక్షణమే అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. బేడా బుడగ జంగం ఖమ్మం జిల్లా అదధ్యక్షులు చిన్నగంగయ్య , డక్కలి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు, ఎమ్మార్పీఎస్ టి యస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు, మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అదధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ లు మాట్లాడుతూ తెలంగాణలో మతోన్మాద శక్తులు ఉత్తర ప్రదేశ్ బీహార్ తరహాలో దళితులపై దాడులు చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో అశాంతిని సృష్టించాలని కొంతమంది మతం ముసుగులో దళితులను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను సంఘటితంగా అరికట్టాలని వారు సూచించారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా దళిత సంఘాలు ఐక్యంగా పోరాడుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ జిల్లా నాయకులు జంగం వెంకయ్య మాదిగ, కుక్కల కృష్ణ మాదిగ, బచ్చలకూరి శ్రీనివాసరావు, పొంగు వెంకటేశ్వర్లు, పుల్లూరి శ్రీనివాస్ , తగరం నాగరాజు, తగరం శ్రీహర్ష, తగరం వెంకటేశ్వర్లు, తగరం సత్యం, పుల్లూరి గౌతమ్, తగరం ఉపేందర్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రతిష్టాత్మక "విశ్వదాత" అవార్డుకు గంట్ల ఎంపిక

**ఎలకుర్రులో ఈ నెల 8న ప్రధానం**

**విశాఖపట్నం, మే 3(ప్రజాక్షేత్రం):**ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మహాత్మాగాంధీకి అత్యంత ప్రీతిపాత్రులు,అమృతాంజనం, ఆంధ్ర పత్రిక వ్యవస్థాపకులు దేశోద్ధారక, విశ్వదాత బిరుదాంకితులు కి శే. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు పేరిట అయన జన్మస్థలం కృష్ణా జిల్లా పామర్రు మండలం ఎలకుర్రులోని"విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ "ప్రతి ఏటా ప్రధానం చేసే "విశ్వదాత " అవార్డుని ఈ ఏడాది జర్నలిజం, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందించిన విశాఖకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఎంపికయ్యారు.ఇందుకు సంబందించిన వివరాలు శనివారం వారి కుటుంబ సభ్యులు తెలియచేసారు.కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్రపత్రికను స్థాపించి స్వాతంత్ర్య పోరాటంలో అక్షరాయుధాలు అందించారు.దివ్యమైన ఔషదం అమృతాంజనం అయన సృష్టి. శ్యామలా ప్రాథమికోన్నత పాఠశాలను శతాబ్దంకి పూర్వమే స్థాపించి కులమత భేదాలకు తావులేకుండా అన్ని వర్గాలకు, కులాలకు ఉచిత విద్య అందించారు. ఈ పాఠశాలను మహాత్మా గాంధీ మూడుసార్లు సందర్శించారు. ఈ సమయంలోనే ఆయనకు విశ్వదాత అనే బిరుదుతో గాంధీజీ గౌరవించారు. కళాకారుడుగా కూడా ప్రసిద్ధి చెందిన ఆయనకు అన్ని రంగాల్లో నాగేశ్వరరావు పంతులుగారికి ప్రవేశం ఉన్నందునే విద్య, వైద్య, కళా, జర్నలిజం రంగాలలో విశిష్ట సేవలు అందచెసిన ప్రముఖులను విశ్వదాత బిరుదుతో ప్రతియేటా బహుకరించే



విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ప్రకృతి అలారారే అయన స్వగ్రామం పదహారణాల పల్లెటూరు ఎలకుర్రులో ఈ నెల 8వ తేదీ సాయంత్రం జరిగే ప్రధానోత్సవ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబుకు ఈ పురస్కారాన్ని అతిధులు చేతులు మీదుగా అందచేయటం జరుగుతుందని ఫౌండేషన్ కార్యదర్శి, నాగేశ్వర రావు పంతులు గారి మనుమడు కాశీనాధుని నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఇప్పటికే ఈ అవార్డు ప్రముఖ సినీ దర్శకులు కె.విశ్వనాధ్ లాంటి ప్రముఖులెందరికో ప్రధానము చేసినట్లు నాగేశ్వర రావు తెలిపారు... ఇటువంటి అవార్డు తనకు దక్కడము పట్ల గంట్ల శ్రీను బాబు సంతోషం వ్యక్తము చేసారు.. ఇప్పటి వరకు మూడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు లు,, ఎన్నో జాతీయ, ఇతర పురస్కారంలు స్వీకరించినప్పటికీ ప్రముఖ కాశీ నాధుని నాగేశ్వరరావు పంతులు అవార్డు రావడం చాలా పూర్వ జన్మ సుకృముగా భావిస్తున్నట్లు శ్రీనుబాబు పేర్కొన్నారు.. ప్రతిస్టాత్మక అవార్డు కు ఎంపిక కావడం పట్ల సీనియర్ జర్నలిస్ట్ లు వివిధ జర్నలిస్ట్ సంఘాలు హర్షము వ్యక్తము చేసారు..

# భీంగల్ పట్టణంలో శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**భీంగల్ మే 03(ప్రజాక్షేత్రం):**భీంగల్పట్టణంలో రోజువారీగా జరిగే శానిటేషన్ పనులను శనివారం కమిషనర్ గోపు గంగాధర్ పరిశీలించారు.పట్టణంలో వివిధ ఏరియాల్లో చెత్త సేకరిస్తున్న ట్రాక్టర్ ని పరిశీలించి డ్రైవర్లకు తగు సూచనలు చేశారు.పొడి చెత్తను తప్పనిసరిగా డి ఆర్ సి సెంటర్ కు తరలించాలని డ్రైవర్లను ఆదేశించారు.పట్టణంలో మెయిన్ రోడ్ల వెంబడి ఎక్కడ చెత్త ఉండకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా పనులు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శానిటేషన్ వర్కర్లకు సూచించారు. తప్పనిసరిగా ఓ ఆర్ ఎస్ పాకెట్లను వారి వెంట ఉంచుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కలిపిన మంచినీళ్లనే తీసుకోవాలని అన్నారు. వారి వెంట మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్**

**ప్రజాక్షేత్రం సిద్దిపేట మే 3:** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించి వరిధాన్యం సేకరణను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, తేమ శాతం కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేయడానికి పట్టే సమయం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వెంటనే తేమ శాతాన్ని కొలిచి తూకం వేసి మిల్లులకు పంపించాలని అన్నారు. వివరాలను ఆన్లైన్ చేసి రైతులకు 48 గంటల్లో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు చల్లని త్రాగునీరు సౌకర్యం ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ సలీమ్ మియా, సంబంధిత అధికారులు ఉన్నారు.

# శ్రీ నింబాద్రి లక్ష్మీన్న సింహస్వామి వారి గ్రామాలయంలో ప్రారంభమైన స్వామి వారి జయంతి నవరాత్రి ఉత్సవాలు

**భీంగల్ మే 03(ప్రజాక్షేత్రం):**భీంగల్ పట్టణంలోని అంగడి బజార్ లో గల శ్రీ నింబాద్రి లక్ష్మి నృసింహస్వామి వారి గ్రామాలయంలో జయంతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమైనవని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నంబి లింబాద్రి తెలిపారు. గ్రామాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో అలంకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలు తెలుపుతూ మే 2 నుండి మే 13 తారీకు వరకు కొనసాగుతాయని తెలిపారు. ఉత్సవ ఆరంభం సందర్భంగా గ్రామ దేవతకు సారే సమర్పణ చేయడం జరిగిందన్నారు.మే 3 శనివారము దీపారాధన, స్వస్తి పుణ్యాహవాచనము, మాతృకా,మంటపదేవతా స్థాపన,సాయంత్రం 6 గంటలకు సూర్య వాహన సేవ,మే 4 ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు చంద్ర వాహన సేవ,మే 5 సోమవారం రోజున సాయంత్రం 6 గంటలకు హంసవాహన సేవ,మే 6 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటలకు శేష వాహన సేవ,మే 7 బుధవారం రోజున సాయంత్రం 6 గంటలకు అశ్వవాహన సేవ,మే 8 గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు హనుమద్వాహన సేవ,మే 9 శుక్రవారం రోజున ఉదయం 8 గంటలకు గ్రామప్రదక్షిణము, సాయంత్రం 6 గంటలకు గజవాహన సేవ,మే 10 శనివారం రోజున శ్రీ వేద వ్యాస



జయంతి,శ్రీ నరసింహ జయంతి అభ్యంగము, పంచామృతాభిషేకము, మహాభిషేకము,సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ప్రాదుర్భావోత్సవము, రాత్రి 9 గంటలకు డోలా సేవ,మే 11 ఆదివారము రోజున ఆలయంలో ఉదయం 6 గంటలకు చిన్న గరుడ వాహన సేవ ఉపరి పౌర్ణిమ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు పెద్ద గరుడ వాహన సేవ పైన గ్రామోత్సవము,మే 12 సోమవారం లలితము, హారతి మంత్రపుష్పము, మే 13 మంగళవారం రోజున సీతారామ కళ్యాణము హరికథ, దేవతోద్వాసనము, ఉద్వర్చనము, మహాభిషేకము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నంబి లింబాద్రి మాట్లాడుతూ శ్రీవారి సమస్త భక్తులు శ్రీ నింబాద్రి లక్ష్మి నృసింహ స్వామి వారి జయంతి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ సమస్త శ్రీవారి భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.


# రంగనాయక సాగర్లో ఇద్దరి గల్లంతు



**మహిళా మృత దేహం వెలికి తీత**

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:** చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగనాయక సాగర్ లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈతకు వెళ్లి ఇద్దరు గల్లంతు అయ్యారు. ఒకరి మృతదేహం లభ్యంకాగా మరో మృత దేహం కోసం గజ ఈతగాళ్ళు గాలిస్తున్నారు. వరంగల్ నివాసులైన రెండు కుటుంబాలు హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యలో రంగనాయక సాగర్ లో ఈత కొడుదామని రంగనాయక సాగర్ లోకి దిగారు. ప్రమాదవశాత్తు మెహరాజ్ వయస్సు 13 సంవత్సరాలు, ఎనిమిదో తరగతి, అర్బాజ్ వయస్సు 15 సంవత్సరాలు, ఎనిమిదో తరగతి గల్లంతు కాగా మెహరాజ్ మృత దేహంను నీటిలో నుండి బయటకు తీశారు. అర్బాజ్ మృతదేహం గురించి చిన్నకోడూరు పోలీసు బృందం, సిద్దిపేట ఫైర్ సిబ్బంది ఆచూకీ గురించి గజ ఈతగాళ్లతో సహాయంతో మృతదేహం గురించి వెతుకుతున్నారు. కాగా మరో యువతి మృత దేహం నీటిలో నుంచి బయట పడింది. వివరాలు తెలియాలిసి ఉంది.





## బలవంతంగా సినిమాను వీడాల్సి వస్తుందేమో

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న ఆయన మాట్లాడుతూ..“మనం ఒకటి అనుకుంటే విధి మరొకటి చేస్తుంది. నేను స్టార్‌గా ఎదగాలని ఇండస్ట్రీకి రాలేదు. నా అప్పులు తీర్చడానికి నటుడిని అయ్యాను. నా మొదటి సినిమా చూస్తే అందులో నా నటన భయంకరంగా ఉంటుంది. తమిళంలో కూడా నా సినిమాలకు మరొకరితో డబ్బింగ్ చెప్పించేవారు. నేను మాట్లాడే యాస బాగలేదని ఎంతోమంది విమర్శించారు. ఇప్పటికీ కొందరు మిమిక్రీ చేసేటప్పుడు తొలినాళ్లలో నా మాటతీరును చేస్తారు. కానీ, నేను ఆ విమర్శలకు కుంగిపోలేదు. సవాలుగా తీసుకున్నాను. నిజాయతీగా పని చేశాను” అని అన్నారు. అలాగే.. “నేను నటన నుంచి ఎప్పుడు వైదొలగుతానో ఎవరికీ తెలియదు. బలవంతంగానైనా సినిమాను వీడాల్సి రావొచ్చు. నేను ఏ విషయాన్ని తేలికగా తీసుకోకూడదనుకుంటున్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో తెలియదు కదా!. నన్ను వారంతా ఆదరిస్తున్నప్పుడే వైదొలుగుతానేమో. జీవితం చాలా విలువైనది. నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అలాగే నా స్నేహితులు, బంధువుల్లో చాలామంది జీవితంతో పోరాటాలు చేస్తున్నవారు ఉన్నారు. వారంతా క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటూ జీవిస్తున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ అర్థమవుతుంది. నేను నా లైఫ్‌లోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలనుకుంటున్నా. జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నాను. సమయాన్ని వృథా చేయను” అని చెప్పారు.

## ‘క’ సినిమాకి అరుదైన అవార్డు

టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘క’ చిత్రానికి అరుదైన ఘనత దక్కింది. ‘దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్’లో ఉత్తమ చిత్రం అవార్డు సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమా బృందానికి నెటిజన్లు విషెస్ తెలియజేస్తున్నారు. ఫాంటసీ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సినిమాకు సుజిత్, సందీప్‌లు సంయుక్తంగా దర్శకత్వం వహించారు. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్ సమర్పణలో చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించారు. నయన్ సారిక, తన్వీ రాయ్‌లు కథానాయికలుగా నటించారు. చిన్న సినిమాగా గతేడాది అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ‘క’ భారీ విజయం సాధించింది. మంచి వసూళ్లు కొల్లగొట్టి కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా థియేటర్ల కొరత కారణంగా మొదట తెలుగులో మాత్రమే విడుదలైంది. అయినప్పటి ఈ చిత్రం ఆడియన్స్ నుంచి విశేష స్పందన అందుకుని పాన్ ఇండియా స్థాయిలో హిట్ కొట్టింది. తాజాగా అరుదైన ఘనతను దక్కించుకుంది.





## పాకిస్తాన్ పాపతో మహేష్ బాబు కొడుకు షికార్లు

పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్, భారత్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే ముందు నుండి ఇదే శత్రుత్వం ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఇది మరీ తీవ్రతరం అవుతూ ఉంటుంది. అయితే ఇరుదేశాల మధ్య గొడవ జరుగుతున్న వేళ తాజాగా మహేష్ బాబు కొడుకు.. పాకిస్తాన్ అమ్మాయితో తిరుగుతూ వివాదంలో ఇరుక్కున్నాడు. విదేశాల్లో చదువుకుంటున్న మహేష్ బాబు కొడుకు గౌతమ్ అప్పుడప్పుడు తన ఫ్రెండ్స్ తో కలిసి ఎంజాయ్ చేసిన వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాడు. తాజాగా గౌతమ్ కి సంబంధించి ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆ వీడియోలో మహేష్ బాబు తనయుడు ఇండియన్స్ క్రికెటర్ల జెర్సీ ని వేసుకొని కనిపించగా ఆయన పక్కనే ఉన్న మరొక అమ్మాయి పాకిస్తాన్ జెర్సీ వేసుకొని కనిపించింది. అయితే వీరిద్దరూ ఎంతో నవ్వుకుంటూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ ఉన్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇది క్యూట్ వీడియోనే అయినా ఇండియా కి పాకిస్తాన్ కి మధ్య గొడవలు జరుగుతున్న వేళ ఇది వివాదానికి దారి తీసింది. ఇప్పుడు ఇలాంటి వీడియోలు షేర్ చేయడం అవసరమా అంటూ మహేష్ బాబు కొడుకు గౌతమ్ పై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## తల్లి కాబోతున్న అందాల రాక్షసి..?

టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్, నటి లావణ్య త్రిపాఠి దంపతులకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో జోరుగా చక్కర్లు కొడుతోంది. ఈ జంట త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారంటూ నెట్టింట విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. గతేడాది ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట గురించి వస్తున్న ఈ వార్త మెగా అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. లావణ్య తల్లి కాబోతుండటంతో మెగా కుటుంబ సభ్యులు సంతోషంగా ఉన్నారని కథనాలు వస్తున్నాయి. అయితే, ఈ ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందనే దానిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. త్వరలోనే మెగా కుటుంబం ఈ శుభవార్తను అధికారికంగా ప్రకటిస్తుందని కూడా కొందరు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ వరుణ్, లావణ్య దంపతులకు మెగాఫ్యాన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330